# చంద్రబాబు పాలన స్వర్ణ యుగం

-రూ.1.71కోట్లతో రహదారులకు శంకుస్థాపన చేసిన మంత్రి 'నిమ్మల'





మిగతా 2 లో..

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,18 ఏప్రిల్ 2025 8 పేజీలు

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా

# పటిష్ట చర్యలు





- అధికారులకు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశం..
- ఉమ్మడి ప.గో.జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వేసవిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో గురువారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, చిర్రిబాలరాజు, జిల్లా ఇంచార్జ్‌కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జెడ్పిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్‌బొలిశెట్టి శ్రీనివాస్,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,పలువురు జెడ్పిటిసీలు తమప్రాంతాలలోని కొన్నిగ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలనికోరారు. ఈవిషయంపై చైర్‌పర్సన్ స్పందిస్తూ జిల్లాలో కృష్ణా,గోదావరి కాలువలను కట్టివేసి తేదీని ఈనెల22వరకు పొడిగించినందున,ఈలోగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని త్రాగునీటి నీటివనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, కాల్వల ద్వారా శివారు ప్రాంతాలకు కూడా నీరుఅందేలా చర్యలు తీసుకోవాల న్నారు.మండలంలో చేపట్టే అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలు జెపిటిసిలకు తెలియ జేయాల్సిందే అన్నారు. మండలంలో చేపట్టే ప్రభుత్వ అధికారిక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రోటోకాల్ ప్రకారం సంబంధింత జెడ్పిటిసిలు, ఎంపిపి,ఇతర ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, ప్రోటోకాల్ ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకుంటామని జెడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ హెచ్చరించారు.ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలకు గత 18నెలలుగా రావలసిన గౌరవవేతనం బకాయిలు అందించేందుకు చర్యలు తీసుకోవాలనికోరారు.

- తరువాయి 2లో..



## కొల్లేరుపై 'సుప్రీం' వెసులుబాటు కల్పించడం

# శుభ పరిణామం

ఎట్టకేలకు ఫలించిన ఎన్డీఏ ప్రభుత్వాల కృషి
ఎంపీ పుట్టా మహేష్ వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరు ప్రాంత ప్రజల వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు మూడునెలలు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి మొదటి అడుగు పడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాల మార్గదర్శకత్వంలో తనతో పాటు కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్,చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు,ఏలూరుజిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి చేసిన కృషి ఫలించిందని ఎంపీ స్పష్టం చేశారు. కొల్లేరు సరిహద్దులు నిర్ణయించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన చర్యలతో ఈ ప్రాంత ప్రజలుభయాందోళనకు గురికావలసిన పరిస్థితిని ఎమ్మెల్యేలు, తాను, టిడిపి జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి వివరించడం

- తరువాయి 2లో..

# పేదల ఇళ్లు కూల్చివేత

- కూల్చివేతను అడ్డుకున్న బాధితులు
- సిపిఎం నేత రామకృష్ణ అరెస్ట్ - మూడున్నర గంటలపాటు ఉద్రిక్తత





**కాళ్ల/భీమవరం,మేజర్‌న్యూస్ :** కాళ్ల మండలం బొండాడ మెయిన్ రోడ్‌లో ఉన్న ఇళ్లను కూల్చేందుకు పంచాయతీ అధికారులు పోలీసులు గురువారం ఉదయం ప్రయత్నించారు.పోలీసుల బందోబస్తుతో పంచాయతీ, పోలీసులు ఆధ్వర్యాన ఇళ్లను కూల్చేందుకు జెసిబి తీసుకొచ్చారు. స్థానిక పేదలు బాధితులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణలు జెసిబిని అడ్డుకున్నారు.పోలీసులు రెండు పర్యాయాలు రామకృష్ణను అరెస్ట్ చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు.దీనితోకొంత సమయం ఉద్రిక్త వాతావరణం. పోలీసుల సహకారంతో ఇళ్లను కూల్చడానికి చేసిన ప్రయత్నాలను పేదలు సైతం అడ్డుకున్నారు. ఇళ్ళ తొలగింపును 28 ఇళ్ళకు సంబంధించిన పేదలు తీవ్రంగా ప్రతిఘటించారు.

- తరువాయి 2లో..

# లారీని ఢీ కొట్టిన కారు

## ఒక విద్యార్థి మృతి - ఏడుగురికి గాయాలు





(ఫైల్ ఫోటో)

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** స్విఫ్ట్ డిజైర్ కారు అతివేగంతో వచ్చి లారీని ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా ఏడుగురికి గాయాలు అయిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయిజాతీయ రహదారిపై అశ్వరావుపేట వైపునుంచి వస్తున్న లారీని జంగారెడ్డిగూడెం నుండి వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి లారీను ఢీకొనడంతో సంఘటనా స్థలంలో టీ.నర్సాపురం మండలంమెట్టగూడెంకు చెందిన కోమటి స్వామి(18) అనేయువకుడుమృతిచెందగాఏడుగురికి యువకులకు గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. యువకులు తెలిపిన వివరాలు ప్రకారం జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న వారు తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటిసంవత్సరం చదువుతున్నారు.అయితే ఎనిమిది మంది విద్యార్థులు కార్ తీసుకొని ఒక విద్యార్థి స్వస్థలం భద్రాచలంకాగాఅతనిపుట్టినరోజు సందర్భంగా అక్కడికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# దశాబ్దాల నాటి ఎస్సీల కల నేటికి సాకారం



ఏలూరు,మేజర్ న్యూస్ : దశాబ్దాల నాటి ఎస్సీలందరి కల నేటికి సాకారం అయ్యిందని పలువురు దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు. దళితులందరికీ న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు తీసుకున్న చర్యల కారణంగానే ఇంతటి ఘనత సాధ్యమైందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ నిరీక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీద్వారా తన విశ్వసనీయతను నిరూపించుకుందంటూ వెల్లడించిన దళిత నాయకులు, టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమ సంతోషాలను మేళవించి కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన ఎమ్మెల్యే చంటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.ఈ సమావేశంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు జింజు మోజెస్,మాజీ కార్పొరేటర్ జిజ్జువరపు ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ నేటి ఆర్డినెన్స్ ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాటాలకు ఫలితమని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రివర్గానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో దళిత సంఘాల నేతలు పెద్దాడ వెంకట రమణ,మెలిపాక వెంకన్న,వినుకొండ శ్యామలరావు, మందపల్లి పాలస్, మేతర అశోక్,మట్టా రంజిత్,కత్తి బాబ్జీ,శ్రీరాం రమేష్,ఆలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు

మొదటిపేజి తరువాయి

పారిశ్రామికా భివృద్ధిలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా మంజూరైన యూనిట్లను లబ్ధిదారులతో వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తణుకు సమీపంలో పశువుల మాంసం కేంద్రంకారణంగాపర్యావరణానికి విఘాతం కలుగుతు ందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు.తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లిరాధాకృష్ణ మాట్లాడు తూ జూలైలో కురిసిన అధిక వర్షాలు వలన పంటల కోల్పోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ ఇంకా జమ కాలేదని, వెంటనే జమఅయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా జరిగి ప్రజలలో తలఎత్తుకుని తిరిగే అవకాశం కలిగిందన్నారు. మన జిల్లా పరిషత్తు మూడు జిల్లాలకు సంబంధించినది, సంఖ్యా బలంగా అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి రూ 25 కోట్లు కేటాయించారని,కానీ తాడేపల్లిగూడెంకు రూ.7కోట్లు మాత్రమే మంజూరు చేసారని, భవిష్యత్తులో వ్యత్యాసాలు లేకుండా నిధులు సమానంగా కేటాయించి అభివృద్ధికి సహరించాలని బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ఏజెన్సీ ఏరియాలో ఏడు మండలాలు 121 గ్రామాలు ఉన్న ప్రాంతం గత ప్రభుత్వం నిధులు కేటాయించ అన్ని ప్రాంతాలు వెనుకబడి పోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పది నెలలు పాలనలో సంక్షేమం,అభివృద్ధి వేగవంతంగా జరిగి ఏజెన్సీ ప్రాంతం ప్రజలు ఆనందంతో ఉన్నారని అన్నారు. ఓహెచ్ ఆర్ యస్ మంజూరు అయినా పనులు మొదలు కాక త్రాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఓహెచ్ఆర్ యస్ పనులు పూర్తిచేసి గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి ఏడాదికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఎస్. చిన్న రాముడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిటిడి గోశాలలో గోవులపై వైసిపి నేతల దుష్ప్రచారం దారుణం

**– తీవ్రస్థాయిలో మండిపడిన ఎమ్మెల్యే బడేటి చంటి**



ఏలూరు,మేజర్న్యూస్ : పపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల గోశాలలో గోవులు మృతిచెందాయని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్యే బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ తిరుమల పవిత్రతను కాపాడడానికి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో టిటిడి ఛైర్మన్గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డి తిరుమల ప్రతిష్టను దెబ్బతీసి దేవస్థానాన్ని అన్నివిధాలా భ్రష్టుపట్టించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా ఛైర్మన్గా కరుణాకర్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడడంతో పాటూ ఆస్తులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి అలజడి సృష్టించడం ద్వారా ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టిటిడిపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేలా కుట్రలు చేస్తున్న కరుణాకర్ రెడ్డిలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదర్శ మూర్తి గొట్టుముక్కల సీతారామరాజుకి ఘన నివాళి



ఏలూరు,మేజర్న్యూస్ : స్థానిక శనివారపు పేట రాజుల కాలనీలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రజ్యోతి బ్యూరో జివిఎస్ ఎన్ రాజు తండ్రి సీతారామరాజు 94 మంగళవారం సాయంత్రం ఆశ్రమ హాస్పిటల్లో కాలం చేశారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి గురువారం జివిఎస్ఎన్ రాజు ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంలో తపన చౌదరి మాట్లాడుతూ సీతారామరాజులాగా సేవాగుణం అలవాటుకోవాలని సూచించారు.

# సి.ఆర్.రెడ్డి పి.జి. ప్రాంగణ ఎంపికలో 65 మందికి ఉద్యోగాలు




ఏలూరు,మేజర్న్యూస్ : సర్.సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాల గురువారం హైదరాబాద్, విశాఖపట్నం విభాగాలకు చెందిన లారస్ ల్యాబ్స్ వారి ఆధ్వర్యంలో బి.,ఎస్సీ(కెమిస్ట్రీ), ఎమ్మెస్సీ (ఆర్గానిక్/జనరల్ /ఎనలెటికల్/ ఫార్మసుటికల్ కెమిస్ట్రీ), బి.ఫార్మసీ,ఎం.ఫార్మసీ, ఎలక్ట్రికల్ ,మెకానికల్ విభాగాలలో డిప్లమా చేసిన విద్యార్థులకు ప్రొసెస్ ఆర్ అండ్ డి, క్వాలిటీ కంట్రోల్, ఫార్ములేషన్ క్వాలిటీ ఎస్యూరెన్స్, ఫార్ములేషన్ ప్రొడక్షన్,ఎ.పి.ఐ. ప్రొడక్షన్ కోసం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల కోసం వివిధ కళాశాలల నుండి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులైన అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్.ఆర్.విభాగం డి.సునీత, జి.ఎమ్. క్వాలిటీ కంట్రోల్ రవీంద్రనాధ్, ఎ.జి.ఎమ్. క్వాలిటీ కంట్రోల్ ఎం.ఎన్.బి.శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ హెచ్.ఆర్. విభాగం వి.కృష్ణ మాట్లాడుతూ ఎంపిక విధానంలో ప్రతిభ చూపిన 65 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపి ఎంపికైనవారు విశాఖపట్నం, హైదరాబాద్ బ్రాంచ్ లలో పనిచేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులను సర్ సి ఆర్ ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి డా ఎం.బి.ఎస్.వి. ప్రసాద్,పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, పి.జి.డైరె క్టర్ డా.వి.ఆర్.ఎస్.బాబు యలమర్తి, ప్లేస్ మెంట్ సెల్ కన్వీనర్ డా. టి సుబ్రహ్మణ్యం, ఎం.బి.ఎ. ఆచార్యులు డా.తేర రాజేష్,ఎం.ఉపేంద్ర, డా.జి.రాము,డా.బి.ఎస్.ఎన్. మూర్తి, ఎం.రాజు,డా.జి.ఆర్. సత్యనారాయణ, ఎస్. మాధవి, కె.శైలజ,ఎం.కరీష్మ, కె.నాగరాజు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# చంద్రబాబు పాలన స్వర్ణ యుగం

పాలకొల్లు,మేజర్న్యూస్: జగన్ ఐదేళ్ల పాలన చీకటమయమైతే నేడు చంద్రబాబు పాలన స్వర్ణ యుగం వంటిదని రాష్ట్ర జలవనర్ల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు – మన రామానాయుడు కార్యక్రమంలో రూ 1.71 కోట్లతో పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి భూమి పూజజరిపి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రైతులకు మేలు జరిగే పనులు కోట్లాది రూపాయలతో చేపడుతున్నారటూ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల నాయకత్వాలపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతాంగానికి ఎటువంటి మేలు జరగలేదని, నేడు చంద్రబాబు పాలనలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర బడ్జెట్లో జలవనరులశాఖకు 18,019 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లష్కర్లకు, జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన జీతం బకాయిలు చెల్లించడానికి, ఆరు కోట్ల యాభై ఏడు లక్షలను చంద్రబాబు విడుదల చేశారన్నారు.చీకటి ఒప్పందాలతో అంతర్జాతీయ స్థాయిలో అపఖ్యాతి పాలైన జగన్,విద్యుత్ బిల్లులపై మాట్లాడడం చూస్తే,దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో 9 నెలల కూటమి ప్రభుత్వంలో పంట కాలువల వెంబడి 130 వరకు గ్రావెల్ రహదారుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సర్పంచ్ బి హెచ్ ఇందిరదేవి, దిడ్ల మని వజ్రం, ఇంటి శ్రీరాములు, నడపన శ్రీనివాస్,దండు కాసిరాజు, పడమట మావుళ్ళు, పనమట సత్యనారాయణమూర్తి, అయినపర్తి వెంకటేశ్వరరావు, అంగర బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొల్లేరుపై 'సుప్రీం' వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం

మొదటిపేజి తరువాయి

జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన వారు కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వచ్చారని వెల్లడించారు. కొల్లేరు ప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్య మంత్రి,ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసా మేరకు సుప్రీంకోర్టు ఆశ్రయించడం జరిగిందని ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రజల వాదనలు వినేందుకు సుప్రీంకోర్టు సానుకూలత వ్యక్తం చేస్తూ మూడు నెలలు గడువు ఇవ్వడం ఊరట లభించిందని ఎంపీ పేర్కొన్నారు. సమగ్ర వివరాలతో జిల్లా కలెక్టర్ నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో సమర్పిస్తారని ఎంపీ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వాలు కొల్లేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాయని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

# పేదల ఇళ్లు కూల్చివేత

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు నుంచి ఆదేశాలు రావడంతో ఆకివీడు సర్కిల్ సీఐ జగదీశ్వరరావు ఆకివీడు, ఉండి,కాళ్ళ ఎస్సైలు,పోలీసులు, పోలీసుల బందోబస్తుతోపేదలు, బాధితులను, సిపిఎం నాయకుడు గొర్ల రామకృష్ణను అరెస్టు చేసి కాళ్ళ పోలీస్ స్టేషన్కు తరలించారు.పేదల ఇళ్ళ తొలగింపును జెసిబితో చేపట్టారు. గురువారం ఉదయం 9 గంటల నుంచి 12:30 గంటల వరకు పేద ప్రజలు,బాధితులు,సిపిఎం మండల కార్యదర్శి ఇళ్ల కూల్చివేతను అడ్డుకున్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చివేతని అడ్డుకుంటున్న మహిళలను అరెస్టు చేశారు. ఇళ్ళు తొలగించి ఇళ్ళ పక్కన ఉన్న రైతులు ,భూస్వాములు,తమ అనుచరుల వ్యవసాయ భూముల విలువ పెంచడానికి, లేదా వారికి కట్టపెట్టడానికి పాలకులు ఇల్లు తొలగిస్తున్నారని నిలువ నీడ లేకుండా చేస్తున్నారని రామకృష్ణ ఆరోపించారు. బొండాడలో తొలగించిన ఇళ్లకు చేర్చి ఇరిగేషన్ పోరంబోకు భూమి 79 సెంట్లు ఉంది.

ఆ భూమిలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో బాధితులు కట్టా కిట్టయ్య,కట్టా సత్యవతి, పల్లమ్మ, కందుల బాలాజీ, లీలా కుమారి, కందుల నాగమణి, ఆరేపల్లి సత్యవతి,ఆరేపల్లి రమేష్, కట్టా భవాని, కట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞాన యాత్రకు ఎమ్మెల్యే చింతమనేని సహకారం





## – కృతజ్ఞతలు తెలిపిన 250 మంది విద్యార్థులు

**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి తరగతులు చదువుతూ సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగిన 250 మంది విద్యార్థులను గుర్తించి,రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ తరపున వారందరిని బుధవారం రాత్రి ఏలూరు నుంచి హైదరాబాద్ నగర పర్యటనకు పంపించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే గతంలో ఇదే విధంగా విశాఖపట్నం పర్యటనకు ఏలూరు జిల్లా విద్యార్థులు వెళ్లిన సమయంలో రాత్రి సమయంలో విద్యార్థులంతా కలిసి ఒకచోటకు చేరుకుని బయలుదేరే సమయంలో బస్సులు కోసం రోడ్ల వద్ద, మైదానాల్లో ఎదురు చూస్తూ చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారుఅయితే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వచ్ఛందంగా స్పందించి ముందుకు వచ్చారు. అశోక్ నగర్ వద్ద కెపిడిటీ హైస్కూల్ ప్రాంగణం నుంచి విద్యార్థులకు స్టార్టింగ్ పాయింట్ గా నిర్ణయించాలని, అదేవిధంగా బస్సులు వచ్చే వరకు కూడాస్టార్టింగ్ పాయింట్కు చేరుకున్న విద్యార్థులు అంతా కూడా రాత్రి సమయం వల్ల ఎలాంటి ఇబ్బంది పడకుండా పాఠశాల ఆవరణలో ఉన్న ఆడిటోరియంలోపల కూర్చునే లాగ వారికి ఎమ్మెల్యే చింతమనేని ఆడిటోరియం నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అందరికీ కూడాతాగటానికి జ్యూస్ ప్యాకెట్లు అందించారు. అదేవిధంగా హైదరాబాద్లో విద్యార్థులకు ,వారితో పాటు ఉండే సిబ్బంది అందరికీ కూడా హైదరాబాద్లోని ప్రముఖ ప్యారడైజ్ బిర్యానినీ డిన్నర్గా ఏర్పాటు చేయాలని,అందుకు అయ్యే ఖర్చు అంతా కూడా తాను వ్యక్తిగతంగా చెల్లిస్తానూ అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం బుధవారం రాత్రి ఆడిటోరియం వద్దకు స్వయంగా చేరుకున్న ఎమ్మెల్యే ఏలూరు నుంచి హైదరాబాద్కు ప్రయాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినటువంటి ఈ శాస్త్రీయ అధ్యయన యాత్రను విద్యార్థులు మరింత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బుధవారం రాత్రి హైదరాబాద్ నగరానికి 5బస్సుల్లో బయలుదేరి వెళ్తున్న జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శాస్త్రీయ అధ్యయన యాత్రను ఎమ్మెల్యే చింతమనేని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలవరం ప్రాజెక్టులో రెండో రోజు కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

## – పాల్గొన్న కేంద్ర బృందం సభ్యులు, జలవనరుల శాఖ అధికారులు



**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలు రెండో రోజు గురువారం కూడా కేంద్ర నిపుణుల బృందం చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్దార్థ్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడంతో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయంలో పరీక్షించేందుకు సేకరించారు. స్థానికంగా, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్లో నిర్వహించే పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో అవసరమైన మేర ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ వి.నిర్మల, ఈఈ డి శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో లక్ష్యాలను పూర్తి చేయాలి

## – మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర

## – సోలార్ ప్రాజెక్టుల భూసేకరణ వేగంగా పూర్తి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే ,నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

స్థానిక కలెక్టరేట్ లో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నగరంలో త్రాగునీటి సమస్యలేకుండా అన్నిచర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, ఇరిగేషన్ ఎస్ ఈ నాగార్జునరావు, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, డిఎస్ఓ ప్రతాప్రెడ్డి,డిఐసి జిఎం సుబ్రహమణ్యేశ్వరరావు, కాలుష్య నియంత్రణామండలి ఈఈ వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి అతిథి గృహ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ అతిథి గృహానికి 10 లక్షల రూపాయలతో నిర్మించే ప్రహరీ గోడ నిర్మాణ పనులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ గురువారం ప్రారంభించారు. 70 మీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణ పనులను, జిల్లా పరిషత్ జనరల్ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని, పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయడం జరిగిందని చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.వి.రమణారావు,డీఈ జె.శ్రీనివాస్,డిఆర్ఐ డీఈ శ్రీనివాస్, ప్రాజెక్ట్ డీఈ సురేష్,జిల్లాలోని జెడ్పిటిసి, ప్రభృతులు పాల్గొన్నారు.

# నేడు పెదవేగి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి వేగివాడ సబ్ స్టేషన్లో మరమత్తులు నిమిత్తం ఆర్డిఎస్ఎస్ పథకం పని నిమిత్తం ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునాని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికరణంగా వేగివాడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడునాని, కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని అంబేద్కర్ కోరారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** జంగారెడ్డిగూడెంలో ఇంటర్ విద్యార్థిని (16) ఫ్యానుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు విడిగా ఉండడం,ఒక సబ్జెక్ట్లో ఫెయిల్ అవడంతో మనస్థాపానికి గురైన బాలిక మృతి చెందినట్టు సమాచారం. అను మాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# కూటమి ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి



**బుట్టాయగూడెం, మేజర్ న్యూస్ :** దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు అన్నారు. మండలంలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి చంద్రబాబు నాయుడు రుజువు చేశార న్నారు. ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణి యమని తెలిపారు. గతంలో రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదికపై మంత్రులు కమిటీ ఇచ్చిన నివేదకపై క్యాబినెట్ చర్చించి 200 పాయింట్లు రిజిస్టర్ అమలకు నిర్ణయించిందన్నారు. త్వరలో విడుదల చేయనున్న డిఎస్సి నోటిఫికేషన్ తోనే విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు సమానంగా అందేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరక కృష్ణారాజు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కప్పల నాగేశ్వరరావు (జోష్), బేధంపూడి దాసు, గొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి చింతమనేని జీవిత లక్ష్యం





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ప్రజలకు చింతలు లేకుండా చేయడమే చింతమనేని ప్రభాకర్ జీవిత లక్ష్యం"అని శ్రీయాజ్ఞవల్క్య రాజాశ్రమం పీఠాధిపతి శ్రీకృష్ణ చరనానంద భారతి స్వామీజీ అభినందించారు. సమస్త ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రం భారత దేశం అని-మొందూరులోని శ్రీయజ్ఞ వల్క్య రాజాశ్రమం అభివృద్ధికి సహకరిస్తాం అని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం మొందూరులోని శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభల్లో దెందులూరు ఎమ్మెల్యే శ్రీచింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో గురువారం నాడు జరిగిన పంచమ వేదాంత సభలను దెందులూరు ఎమ్మెల్యే శ్రీచింతమనేని ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆశ్రమంలో జరుగుతున్న వేదాంతసభలో పాల్గొనటానికి దేశ నలుమూలల నుంచి విచ్చేసిన పీఠాధిపతులను, మఠాధిపతులను,ధార్మికసంస్థల ప్రతినిధులను,స్వామీజీలను, పండితులను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ రాజాశ్రమం పీఠాధిపతులైన శ్రీ అభినవ వివేకానంద శ్రీ కృష్ణ చరణానంద భారతీ స్వామీజీ వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామీజీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా, దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పేద బడుగు బలహీన అణగారిన వర్గాలకు చింతలు లేకుండా సంక్షేమ పాలనను అందించడమే చింతమనేని ప్రభాకర్ ఏకైక లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని, అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం దెందులూరు నియోజకవర్గ ప్రజలఅదృష్టంగా భావించవచ్చని అటువంటి ప్రభాకర్ చింతమనేని ప్రభాకర్కి దేవుడి సహకారం మరింత ఉండాలని కోరుకుంటున్నట్లు శ్రీ కృష్ణ చరణానంద భారతి స్వామీజీ వారు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మన భారత దేశం సమస్త ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, అటువంటి ఆధ్యాత్మికతను సనాతన ధర్మాలను నేటి ప్రజలకు మరింత చేరువ చేసేలాగా హిందూ ధర్మ పరిరక్షణకోసం నిత్యంకృషి చేస్తున్న పీఠాధిపతులకు , మఠాధిపతులకు, ధార్మిక సంస్థల ప్రతినిధులకు, స్వామీజీలకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌గారు తెలిపారు. మొందూరులోని శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ సభల్లో పాల్గొనటానికి దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్కరిని కూడా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆశ్రమం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, వచ్చే 68వ వార్షికోత్సవం నాటికి ఆశ్రమానికి పటిష్టమైన రహదారిని కూడా నిర్మించి సహకరిస్తామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజాశ్రమ పీఠాధిపతులు, స్వామీజీలు మఠాధిపతులు భక్తులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వడ్లపట్లలో మంచినీటి ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు



భీమడోలు,మేజర్‌న్యూస్ :సేవాకార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. గురువారం భీమడోలు మండలం వడ్లపట్లలో స్థానికుల దాహార్తిని తీర్చడానికి బీజేపీ పార్టీ నాయకులు వర్ధినీడి కపిరాజు సొంత నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకును ఎమ్మెల్సీ వీర్రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక వృద్ధులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్సీ చేతులమీదుగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన జల్జీవన్ మిషన్ నిధులు వినియోగించుకోవడం గత వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జల్ జీవన్ మిషన్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారాని సోము వీర్రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీజిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, శరణాల మాలతీరాణి, ప్రవీణ్ పటేల్, ప్రత్తి మదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ప్రొడ్యూసర్ సంస్థను సద్వినియోగం చేసుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మహిళా రైతులను ప్రోత్సహించేందుకు పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకోవాలని, వెలుగు భీమడోలు ఎపిఎం .కె. రత్న కుమారి కోరారు. ఈ మేరకు మండల పరిధిలో 15 మంది సభ్యులుగా గల ఒక కమిటీని నియమించారు. వీరిలో ముగ్గురు డైరెక్టర్లగా వ్యవహరించనున్నారు. వీరి ఆధ్వర్యంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూపుల నియామకం జరుగుతుంది. ఒక్కొక్క గ్రూపులో. పది నుంచి 12 మంది వరకు సభ్యులు ఉంటారు. మండల వ్యాప్తంగా ఈ తరహాలో 100 గ్రూపుల.స్థాపన లక్ష్యం కాగా,ఇంతవరకు 80 గ్రూపుల నియామకాలు పూర్తయ్యాయి. విధివిధానాలు తెలియజేయడంతోపాటు,ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసంభీమడోలు మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం తొలిసారిగా ఎపిఎం.అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం. మాట్లాడుతూ, మండల స్థాయిలో కార్యవర్గ ఏర్పాటు కోసం మేజర్ పంచాయితీల నుంచి ఇద్దరూ, మైనర్ పంచాయతీల నుంచి ఒకరిని సభ్యులుగా ఎంపిక చేసామన్నారు. తాజాగా భీమడోలు మండలానికి కార్యక్రమాల నిర్వహణ కోసం రూ.5 లక్షల రివాల్వింగ్ మంజూరయ్యిందన్నారు. కమిటీ సమావేశంలో వ్యవసాయం చేసే మహిళా రైతుల అవసరాలను గుర్తించి మంజూరైన రివాల్వింగ్ పండు నుంచి లక్ష రూపాయల వరకు రుణాలను అందజేస్తారన్నారు. సకాలంలో వీరు వడ్డీతో సహా చెల్లించిన తరువాత సదరు మొత్తాలను త్రిఫ్ట్ ఖాతాలుగా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అవసరం ఉన్న మరొక మహిళ రైతులకు రుణాలుగా ఇస్తామన్నారు. ఈ తరహాలో ప్రభుత్వం రానున్నకాలంలోమరింతగా రివాల్వింగ్ ఫండ్ విడుదల చేయనుందన్నారు. ఈ తరహాగా జమఅయిన మొత్తాలతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల కొనుగోలు,అద్దెలకు తెచ్చుకునేందుకు రుణాలుగా అందజేస్తారన్నారు. ఇతర వ్యవసాయ పనులకు సైతం రుణాలు అందజేయడంతో పాటు, మార్కెటింగ్ అవసరాల్లో సహకరిస్తారని తెలిపారు. గ్రూపులు తీసుకున్న రుణాలు రెండు సంవత్సరాల కాలవ్యవధిలోగా వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ అకౌంటెంట్ సావిత్రితో పాటు, సమాఖ్య సిసిలు పాల్గొన్నారు.


# ఎంబర్ మన్నారు స్వామి దేవాలయంలో నృత్యనీకేతన్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంబర్ మన్నారు స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఆదిపరాశక్తి నృత్య నీకెతన్ వలవల అనంత లక్ష్మి దేవి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులు చేసిన ఈ ప్రదర్శన భక్తుల ను అలరించింది. కార్యక్రమాలను వంశపారంపర్య ధర్మకర్త, ఈవో తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# వక్ఫ్ బిల్లు సవాలు చేస్తూ కోర్టులో వైసిపి పిటిషన్ పట్ల హర్షం

### మాజీ సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం




**కైకలూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో మార్పులు చేసేందుకై లోక్ సభలో ప్రవేశపెట్టిన బిల్లును సవాలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై కైకలూరు నియోజకవర్గ మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేసినారు. చేస్తూ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో,కైకలూరు ఏలూరు రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. వీరితోపాటు రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,నియోజకవర్గ మైనారిటీ విభాగ అధ్యక్షులు మహమ్మద్ గాలిబ్ బాబు, సోమాల శ్యాంసుం దర్, షేక్ రఫీ, తోట మహేష్,,అబ్దుల్ మాలిక్(మున్నా),ఫిర్దోజ్ ఖాన్, అమీర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత్ దళిత సేన జాతీయ కార్యదర్శిగా డా.అలుగు అనంద శేఖర్

### జాతీయ అధ్యక్షుడు డా.స్వామి వెల్లడి





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** భారత్ దళిత సేన(బీడీఎస్) జాతీయ కమిటీకార్యదర్శిగా ప్రముఖ విద్యావేత్త డా.అలుగు ఆనంద శేఖర్ నియమితులైనట్టు బిడిఎస్ జాతీయ అధ్యక్షుడు డా.బి.స్వామిప్రకటించారు.గురువారం డా.స్వామి జంగారెడ్డిగూడెం పర్యటన సందర్భంగా ఇక్కడి 'అలుగు' కార్యాలయంలో తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు.ఆనందశేఖర్ వంటి విజ్ఞులు, మేధావులు ప్రజాసమస్యలపై స్పందించాలని అన్నారు. మేధావుల మౌనం సమాజానికి నష్టం అని పేర్కొన్నారు.జనహితం కోరే ఎందరో పెద్దలు ప్రముఖులు ఏ కారణంగా నైతేనే మౌనంగా వుంటున్నారని అన్నారు.నేడు దేశంలోను,రాష్ట్రంలోను దళితులు అనేక అవమానాలు, నిర్బంధాలు ఎదుర్కొంటున్నారని,దీనిని తమ సంఘం సీరియస్‌గా తీసుకొంటున్నదని స్వామిస్పష్టం చేశారు. త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయకార్యవర్గ సమావేశంలో తమ విధానాలు కార్యాచరణ తెలియజేస్తాం అని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ కమిటీకార్యదర్శిగా నియమితులైన డా.అలుగు అనందశేఖర్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అలుగును స్వామి ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఢిల్లీలో జరగనున్న జాతీయ సమావేశంలో చర్చించవలసిన అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు అలుగు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు





**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానికం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు ద్వారక తిరుమల సెక్టార్లో గర్భిణీలకు బాలింతలకు ఎదురయ్యే పోషకాహార లోపాన్ని గుర్తించడం మరియు దానిని నివారించడానికి తీసుకోవాల్సిన వాటి గురించి గురువారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ పాల్గొని మాట్లాడుతూ ఒక శిశువుకు జన్మనిచ్చిన తల్లి అనగా బాలింతరాలు బిడ్డకు ఆరోగ్యవంతమైన ఆహారం ఇవ్వడంతో పాటు తన యొక్క మరియు బిడ్డ యొక్క వ్యక్తిగత శారీరక శుభ్రతను తప్పనిసరిగా పాటించాలి అని లేనిచో బిడ్డకు అనారోగ్యం వచ్చే అవకాశం ఉందని ఈ విషయం పై సరిగా అవగాహన లేని తల్లులు బిడ్డకు అనుబంధ పోషక ఆహారం అందించడం వలన ఇలా అనారోగ్యం వచ్చిందని అనగా వాంతులు,విరోచనాలు, అవుతాయి అని ఆలోచించి ఆహారం ఇవ్వడం ఆపివేస్తారు. దానికి కారణం అపరిశుభ్రత కూడా అవ్వచ్చు. గర్భిణీగా ఉన్న మహిళ కనీస రెండుసార్లు నులిపురుగుల నిర్మూలన మందు ఆల్బెండజోల్ తీసుకోవడం సరి అయినది. ఇవి మన గ్రామంలో ఆశ వర్కర్ల దగ్గర గాని అంగన్వాడీ టీచర్ల దగ్గర కానీ ఏఎన్ఎం దగ్గర గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని ఉచితంగా ఇస్తారు అని అవగాహన కల్పించారు. ద్వారకాతిరుమల సచివాలయ మహిళా పోలీస్ లక్ష్మీ సుజన మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు 180 ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ని తప్పనిసరిగా ఉపయోగించడం వల్ల ఆ మహిళ ప్రసూతి తదనంతరం కూడా త్వరగా కోలుకోగలుగుతుంది . అంతేకాకుండా కాల్షియం మరియు ఐరన్ లోపం వలన వచ్చే కాళ్లు చేతులు తిమ్మిర్లు అలసట వెన్నునొప్పి తల తిరగడం ఎక్కువగా జుట్టు రాలిపోవడం వంటి వాటిని నివారించవచ్చు అని చెప్పడం జరిగింది. కొద్దిమంది సంవత్సరం దాటిన శిశువులకు ఆకలి మందగించడం మరియు జీర్ణం సరిగా కాకపోవడం వంటివి జరగడానికి కారణం కడుపులో నులి పురుగులు కావచ్చు. వారికి ఆల్బెండజోల్ మాత్ర సగం లేదా సిరప్ రూపంలో గానీ వేయటం ద్వారా జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుందని చెప్పడం జరిగింది.ద్వారకా తిరుమల సచివాలయ ఏఎన్ఎం మోహిని దుర్గ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువుకి తల్లిపాలు తప్పనిసరిగా అలవాటు చేయాలి. బిడ్డ తల్లిపాలు తీసుకునే క్రమంలో ఆ తల్లికి బిడ్డకు సరిపడా పాలు వుంటాయి. కొద్దిమంది మహిళలు సరైన అవగాహన లేక అప్పుడే పుట్టిన నవజాతి శిశువుకి ఆవు పాలు ,తేనె, పంచదార నీళ్ళు, గేదే పాలు వంటివి పట్టించడం జరుగుతున్నది. ఇది సరైనది కాదు. అని చెప్పడం జరిగింది. మరియు అప్పుడే పుట్టిన శిశువులకు స్నానం చేయించేటప్పుడు ముక్కులోను మరియు చెవుల్లోనూ నూనెలు పోస్తూ ఉంటారు. దీనివల్ల ఆ శిశువు ఎదిగిన తర్వాత దీర్ఘకాలిక శ్వాస కోస వ్యాధులకు గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక ఇటువంటివి చేయకూడదు అని అవగాహన కల్పించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలు మాత్రమే సరిపోవు కనుక అనుబంధ పోషకాహారం అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహారంతో పాటు సరిపడా మంచినీరు కూడా అలవాటు చేయాలి అని అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత ఆరోగ్యకరమైన తల్లి...ఆరోగ్య వంతమైన బిడ్డ...ఆరోగ్య వంతమైన సమాజం. అని పాటు నినాదంతో ఎస్సీ కాలనీ ద్వారక తిరుమలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది కృష్ణవేణి రేణమ్మ ఆశా వర్కర్ సుబ్బలక్ష్మి మరియు మహిళలు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ 1కోటి 93లక్షల 36వేల 657లు ఆదాయం





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్నవెంకన్నహుండీ లెక్కింపు గురువారం ఉదయం ప్రమోద కళ్యాణమండపఆవరణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎన్వీ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 20 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపులో శ్రీ వారికి నగదు రూపేణ రూ1కోటి 93లక్షల 36వేల 657లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 326 గ్రాముల బంగారం,4-149 కేజీల వెండి లభించినట్లు ఈఓ పేర్కొన్నారు. పాతనోట్లు 500(10),1000(5), 2000(5),అలాగే 17 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈక్రమంలో అన్నివిభాగాల సూపరింటెండెంట్లు,ఆలయ సిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

# సువార్త ర్యాలీకి సన్నాహక సమావేశం



**నరసాపురం, మేజర్‌న్యూస్:** రాబోయే ఈస్టర్ పండగ ముందురోజు ప్రతిష్టాత్మకంగా గత 14 సంవత్సారాలుగా నిర్వహించే రన్ ఫర్ జీసస్ యేసుక్రీస్తు సువార్తర్యాలీకి సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు.19 వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుండి ప్రారంభం కానున్న రన్ ఫర్ జీసస్ కోసం ముఖ్యులను ఆహ్వానించారు. దీనిలో భాగంగా శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పోతూరి రామరాజు రన్ ఫర్ జీసస్ టీషీర్ట్స్, కాప్స్ రిలీజ్ చేసారు. అనంతరం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ యేసు ప్రేమ స్వరూపి అని క్రీస్తు చూపిన ప్రేమని అందరు కలిగి ఉండాలి అని సర్వ మానవాళి పాపం నిమితం సిలువ పై మరణించి మూడవ దీనానా సజీవుడుగా లేచిన శుభవార్త ను , ఈస్టర్ యొక్క విశిష్టతను తెలియచేసారు.దశాబ్ద కాలం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా దేశంలో పలు ప్రాంతాలలో గుడ్ ఫ్రైడే రోజు కల్వారి సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసు క్రీస్తు ప్రభువు, మూడవరోజు మరణాన్ని జయించి పునరుత్థానం చెందిన ఈస్టర్ రోజును ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు సంబరాలు జరుపుకుంటారన్నారు. ఈ సంవత్సరము ఏప్రిల్ 19-2025 కూడా పలువురిని ఆహ్వానించనున్నామని నిర్వాహకులు తెలిపారు. క్రైస్తవులు ఐక్యతకు నిదర్శనంగా ఏప్రిల్ 19న జరుగనున్న రన్‌ఫర్ జీసస్ ప్రోగ్రాంలో అన్ని మేన్ లైన్ డినామినేషన్ ,ఇండిపెండెంట్ చర్చిల క్రైస్తవ విశ్వాసులు యువకులు, మహిళలు, ఉద్యోగులు, పాస్టర్లు, బిషప్‌లు,ఫెలోషిప్‌నాయకులూఅధిక సంఖ్యలో పాల్గొని ప్రభువు దీవెనలు పొందాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కరపత్రములు, ప్రోగ్రాం రూట్‌మ్యాప్, నిర్వహకులు విడుదల చేసారు. యెతిరాజం రూబెన్, కాకిలేటి డేనియల్ రాజు, ఎండ్ పాత్రాజు ,గుమ్మపు శ్యాం, నిర్వాహకులు టి.సంజయ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో గ్రంథాలయ పునర్ వికాస ఉద్యమం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** స్థానికఅల్లూరి సాంస్కృతిక కేంద్రంలో గురువారం రాత్రి గ్రంథాలయాల ఆవశ్యకత పుస్తకాల ఆవశ్యకత తెలుగు భాష ప్రాధాన్యత అంశాలపై సభ నిర్వహించారు.

ఈ సభకు అరసం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి రాంబాబు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బల హీన పడుతున్న గ్రంథాలయ వ్యవస్థను ఉత్తేజ పరచడం కోసం జాతి యా వత్‌ను గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం వైపు నడిపేందుకు ఊరూరా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమానికి గోదావరి జిల్లాలు ఊపిరి పోసాయన్నారు. అనేక రుగ్మతలతో వ్యవస్థ మొత్తం పతనవస్తాకు చేరుతుందని హెచ్చరించారు. ఈ సమయంలో యువతకు సంస్కారం గ్రంథాలయాల పట్ల అభిలాష నేర్పవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రధాన వక్త ఉద్యమ నిర్వాహకులు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ వంద ఏళ్ల నాటి గ్రంథాలయ ఉద్యమ చరిత్రను వివరించారు. 1983 నుంచి గ్రంథాలయాల పట్ల తగిన శ్రద్ధ పట్టలేదని గ్రంథాలయ వ్యవస్థను పోగొట్టుకోకూడదన్నారు. చాలామంది యువత సెల్ఫోన్‌కు బానిసలుగా మారి గంజాయి ఫోర్నోగ్రఫీలకు దిగజారిపోయారని ఇటువంటి దశలోనే సమాజం మొత్తం చీకటి కమ్ముకుంటుంది అన్నారు.లైబ్రేరియన్ కేజేఎస్ కుమారి, రెడ్డప్ప దవ్వేజి ,అల్లూరి సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాబూశ్రీ, నక్కంటిసుబ్బారావు,సుధీర్ మోహన్ ,గోపాలకృష్ణ గోకలే, తదితరులు మాట్లాడారు. ముఖ్య అతిధులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. గ్రంథాలయాల కోసం వారు చేసిన కృషిని వక్తల అభినందించారు.

## రక్షిత మంచినీటి విభాగాన్ని పరిశీలించిన కమిషనర్



**నరసాపురం, మేజర్‌న్యూస్** :పురపాలక సంఘం పరిధిలోని 2.వార్డు శ్రీహరిపేట నందు గల ప్రధాన రక్షిత మంచి నీరు సరఫరా విభాగాన్ని మునిసిపల్ కమిషనర్ ఎం అంజయ్య గురువారంపరిశీలించారు. మంచి నీటి చెరువు ప్రాంగణం అంతా పిచ్చి మొక్కలని తొలగించి,ఆలం, క్లోరిన్, ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సిబ్బంది హాజరు పట్టి లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు అంతా నీటిని చాలా పొదుపుగా జాగ్రత్తగా వాడుకోవాలి అన్నారు .రక్షిత మంచినీటి సరఫరా చేసే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డి ఈ ప్రవీణ్ చంద్ర,ఎ ఈ కిషోర్, సానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు సిబ్బంది పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలంలోని మేడపాడు గ్రామంలో ఐకేపీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీటీసీ సభ్యులు దేగల సూర్యప్రభ గురువారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు, గతంలో ధాన్యం డబ్బులు సకాలంలో రాక రైతులు ఇబ్బందిపడే పరిస్థితి ఉండేదన్నారు అయితే ప్రస్తుత ప్రభుత్వం రైతులందరికీ సకాలంలోనే సొమ్ములు చెల్లించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు చల్లా నరేంద్ర కుమార్,దేగలవెంకటేశ్వరరావు,జనసేన నాయకుడు నాగరాజు,సత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పొగాకు బ్యారన్‌లు దగ్ధం : రైతుల్ని పరామర్శించిన వైసిపి నేత 'జెట్టి'



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం ఏ.పోలవరం పంచాయతీ చినవారిగూడెంలో బుధవారం రాత్రి 11గంటలకు దాకవరపు అర్జున్ రావు,దాకవరపు రవికృష్ణ వారి రెండు బ్యారెన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రెండు బేరన్లు,ఆరు పొయ్యిలు,రెండు రేకుల షెడ్లు పూర్తిగా కాలి నేల మట్టమైయ్యాయి. నష్టపోయిన రైతులు దాంకవరపు దాకా వరకు అర్జున్ రావు దాకవరపు రవికృష్ణలను పరామర్శించి పంట నష్టం ఎంత,ఎలా జరిగిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గు రునాథరావు వారిని అడిగి తెలుసుకోగా వారు సుమారు 20 లక్షల రూపాయలు పొగాకు పంట నష్టం జరిగింది, రెండు బేరన్లు కలిపి ఎనిమిది లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఆయనకు తెలియజేశారు. పై విషయం జెట్టి గురునాథరావు చినవారిగూడెం గ్రామాన్ని సందర్శించి కాలి బూడిదైన బ్యారెన్లు రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్జున్ రావు, రవికృష్ణ లకు తీవ్ర పంట నష్టం జరిగిందని ఎంతో కష్టపడి రాత్రనక పగలనకా ఎంతో కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో బ్యారన్లు అగ్నికి ఆహుత అవటం చాలా బాధాకరమని ఈ నష్టం ఎవరు పూడ్చలేనిదని ఆయన వాపోయారు. ఈమధ్య ఎక్కువగా పొగాకు బ్యారన్లు ఫైర్ అవుతున్నాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

పరామర్శించిన వారిలో ఏ పోలవరం సర్పంచ్ బుద్దాల సీతారాముడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు,తాడ్వాయి మాజీ సొసైటీ అధ్యక్షులు కనికళ్ళ ప్రసాద్, బుద్దాల నాగేంద్రం బుద్దాల సత్యనారాయణ బండారు సూరిబాబు బండారు ప్రసాద్, దాకవరపు వెంకటేశ్వరరావు, నెల్లూరు గంగరాజు, వీరవల్లి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తస్రావ రుగ్మత దినోత్సవం సందర్భంగా అవగాహన



**కైకలూరు,మేజర్ న్యూస్ :** దొండపాడు నందు ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు గురువారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కైకలూరు నందు ప్రపంచ రక్తస్రావ రుగ్మత దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మెడికల్ ఆఫీసర్ డా.ప్రసన్న , డా.జి.కీర్తి పాల్గొన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ హిమోఫిలియా అనేది ఒక అరుదైన రుగ్మత,దీనిలో రక్తం సాధారణ పద్ధతిలో గడ్డకట్టదు. ఎందుకంటే దానికి తగినంత రక్తం గడ్డకట్టే ప్రోటీన్లు ఉండవు. హిమోఫిలియా దాదాపు ఎల్లప్పుడూ జన్యుపరమైన రుగ్మత" అని తెలియజేసారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ డీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు కొంతమందిలో ఎటువంటి కుటుంబ చరిత్ర లేకుండా హీమోఫిలియా అభివృద్ధి చెందుతుంది. దీన్నే ఆర్జిత హీమోఫీలియా అంటారని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగుల నుంచి వారికి కావాల్సిన ఉపకారణముల కోసం అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కైకలూరు సిబ్బంది, డి.డి.ఆర్.సి సిబ్బంది,దివ్యాంగుల పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులు పూడి అప్పలస్వామికి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కొత్తపేట గౌరీదేవి మందిరం వద్ద స్వాతంత్ర సమరయోధులు, ప్రముఖ కార్మిక నాయకులు, సిపిఐ నాయకులు పూడి అప్పలస్వామి 20వ వర్ధంతి కార్యక్రమం ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. పూడి అప్పలస్వామి స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. అప్పలస్వామి విగ్రహానికి ఏఐటియుసి జిల్లాఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, అప్పలస్వామి తనయుడు పూడి భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూడి అప్పలస్వామి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మహోన్నత వ్యక్తిఅని కొనియాడారు. నగరంలో అనేక రంగాలలో కార్మికులను సమీకరించి కార్మిక సంఘాలను నిర్మాణం చేసి వాళ్ల సమస్యల పరిష్కారానికి అనేక ఆందోళనలు, ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోరాటయోధుడు అప్పలస్వామి అని వారు పేర్కొన్నారు.

ఏలూరు నలు దిక్కుల ఇండ్ల స్థలాలు లేని పేదలకు వందలాది మందికి స్థలాలు ఇచ్చిన ఘనత పూడికి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి ఏరియా కార్యదర్శి ఏఅప్పలరాజు,జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు,నాయకులు కడుపు కన్నయ్య,బట్టా మాణిక్యాలరావు, పోలా భాస్కర్,సిపిఐ నాయకులు పాల రామకృష్ణ,చింతల సూర్యనారాయణ, కొత్తల రాము, గేదెల నాగేశ్వరరావు, యర్రా వెంకటేశ్వర్లు, కనకం జగన్,బి కేయంయు నాయకులు బుగ్గల ప్రభాకర్, ఏ త్రిమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి జనసేనచే రూ.22 వేలు సహాయం

**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** ప్రగడవరం పంచాయతీ నరసింగాపురం గ్రామంలో మధ్యాహ్నాపు సత్యనారాయణ అనే వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబం ఉండటానికి ఇల్లు కూడా లేకపోవడంతో జనసేనపార్టీ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మధ్యాహ్నాపు సూరిబాబుకి గురువారం మండల జనసేనపార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు రూ.22 వేలు ఆర్థిక సహాయం అందించారు. నల్లగోపు సూర్య చంద్రరావు ,మాదాసు రాంబాబు, ప్రగడవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కోసాన చంద్రబాబు ,మధ్యాహ్నాపు వెంకన్న ,నరసింగపురం గ్రామ జనసేనపార్టీ నాయకులందరూ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎజిఎస్ కుమార్,మాదాసు అజయ్,తోట ప్రసాదు,బంటు లక్ష్మణరావు,కాలాబత్తుల రాజేష్,పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లోని పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసూన**





**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు , బాలింతలు ,చిన్నారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసూనఅన్నారు. మండలంలోని చిగురుకోటలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు, 2ఏళ్లలోపు పిల్లలు వారి తల్లిదండ్రులు పౌష్టికాహార ప్రాముఖ్య తలు తెలుసుకోవాలన్నారు. చిరుధాన్యాలు,ఆకుకూరలు,పండ్లు తీసుకోవడంతో రక్తహీనత అధికమించవచ్చన్నారు.

అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూపీ స్కూల్ ఉపాధ్యాయులు సి.వి.ఎల్ నరసింహారావు, షేక్ ముబీన ,అంగనవాడి టీచర్లు ఎస్ అరుణకు మారి,గంగాభవాని, ఏ ,సుభాషిని,డి శ్రీదేవి,ఎం చిన్నారి,ఎస్ పద్మ ,షేక్ ఆశ్రిష్ ఉన్నిసా,చిన్నారులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి





**- సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పరిషత్తు సిఇవో,ఉభయ జిల్లాల అధికారులు,జిల్లా పరిషత్తు సభ్యులతో కలసి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ 1 వ,7 వ స్థాయి సంఘాల సమస్యలు, రెండవ విడతగా 2,3,4,5,6 స్థాయి సంఘాల సమావేశాల్లో ఆయా అంశాలపై సమీక్షించారు. మొదటిగా వివిధ శాఖల అధికారులు జిల్లాలో మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి లో పనులు వాటి వివరాలు, ఇంకా జరగవలసి ఉన్న పనుల వివరాలను వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించుటకు అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని,ఈ విషయంలో అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. జిల్లాలో మంజూరైన కొన్ని పనులు పూర్తిచేయని కారణంగా ఇంకా కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని,వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్తు సమావేశాలకు ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా నుండి అధికారులు హాజరు కాకపోవడంతో హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెడ్పి చైర్ పర్సన్ అన్నారు. ఈ సందర్భంగా సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పి సిఈవో ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో కె.భీమేశ్వర రావు,ఉభయ జిల్లాల వివిధ శాఖల అధికారులు,పలువురు జెడ్పి టిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐస్ క్రీమ్ పార్లర్‌లో కాలం చెల్లిన కెమికల్స్ ఫ్లేవర్స్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** చందన బ్రదర్స్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక ప్రముఖ ఐస్ క్రీమ్ పార్లర్‌లో ఐస్ క్రీమ్ ఐటమ్స్‌లో కాలం చెల్లిన కెమికల్స్ ఫ్లేవర్స్ వాడుతున్నట్టు వచ్చిన సమాచారంతో జిల్లా ఆహార పదార్థాల తనిఖీ అధికారి,అడిషనల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు నేతృత్వంలో గురువారం ఆఐస్ క్రీమ్ షాప్‌లో తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలో బాదం మిల్క్,గ్రేప్స్ మిక్స్ లో కలిపే ఫ్లేవర్స్ కాలం చెల్లి నట్టు తేలిందని చెప్పారు. వాటిని సీజ్ చేశామని ఆహార తనికి అధికారులు తెలిపారు. ముదురుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు బయట విక్రయించే కలుషిత ఆహార పదార్థాలు తీసుకోవద్దని,బాదం, ద్రాక్షా శీతల పానీయాలు ఐస్‌క్రీమ్‌లు సేవించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆహార తనికి అధికారులు సూచించారు.

# ఓటరు నమోదు, చేర్పులు,మార్పులు తప్పులు లేకుండా చేయాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశమై క్లెయిమ్స్ పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఓటర్లు నమోదు, చేర్పులు, మార్పులు తదితర వివరాలను తెలియజేస్తూ ఎవరి కైనా ఎమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మరపట్ల శ్యాంబాబు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటర్ల నమోదులో డబల్ ఎంట్రీలు నమోదు అయ్యి ఉన్నాయని, వాటిని సవరణ చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గత ఆరు నెలల డేటాను పరిశీలించి ఇంకా ఎవరైనా డబుల్ ఎంట్రీలు ఉంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు14 లక్షల 70 వేల 886 మంది ఉండగా ఇందులో పురుషులు 7 లక్షల 20 వేల 613 మంది,మహిళలు 7లక్షల 50 వేల 197 మంది, ట్రాన్స్ జెండర్స్ 77 మంది ఉన్నారన్నారు. ఫారం –6 ఓటు నమోదుకు 906 మంది దరఖాస్తు చేసుకోగా 741 పరిష్కరించడం జరిగిందని, ఇంకా 73 పెండింగ్‌లో ఉన్నాయని, 92 తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం –7 ఓటు తొలగింపుకు 703 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఫారం –8 మార్పులు, చేర్పులకు 2,491 క్లెయిమ్స్ కు గాను 2,135 పరిష్కరించగా 125 తిరస్కరించడం జరిగిందని ఇంకా 232 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఇంచార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మ(్రాపు సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మరపట్ల శ్యాంబాబు, యు.చంద్రశేఖర్, జనసేన పార్టీ జై.శివ, వైయస్సార్సీపి పార్టీ కామన నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ ఎం.రామాంజనేయులు, బీఎస్పీ పార్టీ ఎం.రత్నరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏ తరగతి సభ్యులకు ఆర్యాపురం బ్యాంక్ భరోసా : చైర్మన్ శంకరరావు



**తణుకు,మేజర్‌న్యూస్ :** ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తణుకు శాఖ'ఏ' తరగతి సభ్యులు కోలా శ్రీనివాస రావు ప్రమాదంలో మరణించా రు, లక్ష రూపాయల చెక్కు చైర్మన్ చల్లా శంకర్రావు మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శంకరరావు మాట్లాడుతూ బ్యాంక్ ఏ తరగతి సభ్యులు మరణిస్తే వారి కుటుంబం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సొమ్ము జీవించేందుకు భరోసాగా తోడ్పడుతుందని అలాగే బ్యాంక్ అండగా ఉంటుందని సూచించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలాకి పరమేష్, డైరెక్టర్లు కప్పల సూర్య ప్రకాష్, పడాల శ్రీనివాస్, పిల్లిశ్యామ్‌కుమార్, యర్రమోతు ధర్మరాజు,బుడ్డిగ రవి కొండల రావు, యాళ్ళవెంకటరావు, ముదిగి శ్రీనివాసరావు ,యెనుమల రంగారావు,సింగంపల్లి వెంకటరామ క్రిష్ణ,నీలపాల సూర్య సత్యనారాయణ, సీఈఓ గోడె సుధాకర్,సహాయ సెక్రటరీ తాడేల శ్రీనివాస్, కె.నాగేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే చింతమనేని



**హైదరాబాద్/ దెందులూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది విద్యా ర్థులు శాస్త్రీయ అధ్యయన యాత్రలో భాగంగా గురువారం హైదరాబాద్ నగరంలో పర్యటించారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో పర్యటిస్తున్న జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది చిన్నారులకు,వారి వెంట ఉన్న సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఐ – మ్యాక్స్ వద్ద గల ప్రముఖ ప్యారడైజ్ హోటల్‌లో లంచ్ ఆతిథ్యాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చూపిన ప్రేమాభిమానాలకు విద్యార్థులు,సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు నుంచి శాస్త్రీయ అధ్యయన యాత్రకు బయలుదేరిన విద్యార్థులకు బుధవారం రాత్రి కావలసిన సౌకర్యాలు అందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారి యాత్రను జండా ప్రారంభించిన విషయం విదితమే.

# డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో కేన్సర్ అవగాహన శిబిరం




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** విద్యార్థి దశనుండి కేన్సర్ పై అవగాహన కల్పించాలని అదశ గా పయనిస్తున్న అంతర్జాతీయ లయన్స్ సేవలు స్ఫూర్తి దాయకం అని సామాజిక కార్యకర్త శ్రీమతి కీర్తన అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలల్లో స్మై డెంటల్ హాస్పటల్ అధినేత లయన్ ఎస్తేర్ కమల ఏర్పాటు చేసిన కేన్సర్ అవగాహన శిబిరాన్ని పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు ప్రారంబించారు. డాక్టర్ కమల, కిర్తన, జిక్కిలు బాలికల కు కేన్సర్ పై అవగాహన కల్పించారు. డాక్టర్ కమల మాట్లాడుతూ 316జి గవర్నర్ లయన్ కాకర్ల వేణుబాబు,పర్యవేక్షణ లో కేన్సర్ అవగాహన శిబిరాన్ని, కేన్సర్ పరీక్షలు మహిళలు కి ఎంత గానో ఉపయోగం పడుతున్నాయని వైస్ గవర్నర్ ఎన్ వి ఎస్ పాపారావు, డాక్టర్ సుబ్బారావు,ఆర్‌వి ఎస్ సూర్యనారాయణ రాజు, పిడిజిటీంలు కేన్సర్ నియంత్రణ కై అనేక సేవలు మహిళలకు అందాలని ప్రయత్నిస్తున్నారని అలానే డైమండ్స్ లయన్స్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు లయన్ లంకా శ్రీనివాస్ ల సహకారం తో ఈ క్యాంప్ ను ఏర్పాటు చేశామని కొనియాడారు. అమ్రాన్ బ్యాటరీస్, శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ తరుపున, బ్లడ్ డోనర్ మోజెస్ విలియమ్స్ సహకారంతో కేన్సర్ రహిత శానిటరీప్యాడ్స్, స్నాక్స్ బాలికలకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ని డైమండ్స్ లయన్స్ తరుపున సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో డైమండ్స్ లయన్స్‌చెన్నా రెడ్డి, సతీష్,జొన్నల సతీష్,చిక్కాల అంబిక,తలారి శ్రీదేవి స్కూల్‌ఉపాధ్యాయులు రామాంజనేయులు రామకృష్ణ,రత్నకుమారి,శుభషిని,కృష్ణంరాజు, శ్యామలాంబ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :**అన్నేవారిగూడెం ,ఎంపిపి. ప్రాథమికో న్నత పాఠశాలలో గురువారం పాఠశాలను వీడుతున్న 26 మంది 8వ తరగతి విద్యార్థులకు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభను నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో విద్యాభ్యాసానికి వెళ్లే విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యను నేర్చుకునేందుకు అవసరమైన సలహాలు,సూచనలు అందజేశారు. ఇదేవిధంగా సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న స్టడీ కార్యక్రమానికి భీమడోలు నెంబర్ 4ఎంపిపి ప్రాథమిక పాఠశాల నుంచి ఎంపికైన ఇద్దరు విద్యార్థులు అంతర్రాష్ట్ర పర్యటనకు గురువారం బయలుదేరి వెళ్లారు. దీనిలో భాగంగా వీరు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌ను సందర్శించి,అక్కడగల సృజనాత్మకత తో కూడిన చారిత్రక కట్టడాలను పరిశీలిస్తారు. విద్యాభ్యాసం,ఇతర అంశాలను అధ్యయనం చేస్తారని మండల విద్యాధికారులు భాస్కర కుమార్, శ్రీనివాసరావు తెలిపారు. ఒకరోజు పర్యటన అనంతరం తిరిగి వారు స్వస్థలాలకు చేరుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలియజేశారు.

# ఆయుష్మాన్' కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి




**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ కార్యక్రమం లో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మరియు సిహెచ్‌ఓ లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో పనిచేయుచున్న వీరికి జీత భత్యాలు విషయంలో సమస్యలు తలెత్తాయి వాటిని పరిష్కరించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్‌కి నిరసన కార్యక్రమాలు చేపట్టుటకు వినతిపత్రం సమర్పించారు. అందులో భాగంగా గురువారం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లుప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు గుడాల హరిబాబుకి వినతిపత్రంసమర్పించి తమ సమస్యల పరిష్కరించుటకు సహకరించాలనికోరారు. సిహెచ్‌ఓలుగా పనిచేస్తున్న తమకుగత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయ ంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని. అలాగే ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని. 23శాతం జీతం పెంచాలని. పని ఆధారిత ప్రోత్సాహకాలను సవరించాలని. ఈపీ ఎఫ్ ఓ పునరు ద్ధరించాలని. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలనికోరారు. మాన్యాయమైన డిమాండ్లను పరిష్కరించుటకు మానిరసనకార్యక్రమాలు కొనసాగిస్తామని లంకలకోడేరు పిహెచ్‌సి కన్వీనర్ గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి.సుజిత.రాజశ్రీ,యువతేజస్రవంతి కృష్ణవేణి. లిఖిత, శైలజ, శిరీష,అన్న ప్రైస్,శ్రావణి, మార్త,పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. గురువారం పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడి విజయభాస్కర్ హాజరయ్యారు. మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయిన పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ 13 హామ్లెట్స్ కలిగి ఉన్న అతిపెద్ద పంచాయతీ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విలీనంలో ఏడు గ్రామాలు, మున్సిపాలిటీలో విలీనం కానున్నాయి అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు కృషితో, 15వ ఫైనాన్స్ నిధులను వినియోగించి అనేక గ్రామాల్లో సీసీ రోడ్లను వేయడం జరిగిందన్నారు. మండల డిప్యూటీ ఎంపీడీవో తాళ్ల మూర్తి బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా పని కల్పించాలని, లేదంటే నష్టపరిహారం చెల్లించాలని నిబంధన ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా 300 మందికి జాబ్ కార్డులను అందజేశారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికి ఎలాంటి అవసరం ఉందనేది స్థానిక గ్రామ నాయకుడు,అక్కడి ప్రజల కంటే నిమ్మల రామానాయుడుకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. సుమారు 400 కోట్ల నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి రామానాయుడుకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్డా శ్రీనివాసరావు, మాజీ మండల ఉపాధ్యక్షుడు దిడ్ల రామాంజనేయులు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ (సత్తిబాబు), జక్కంపూడి రాంబాబు, భద్ర రావు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఉల్లాస్





**– ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు సర్వే : ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:**నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులను చేసేందుకు నిర్వహించే ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ వరకు సర్వే నిర్వహించి జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తించిన నిరక్షరాస్యులకు మే 5వ తేదీ నుండి సెప్టెంబరు 18వ తేదీ వరకు వాలంటరీ టీచర్లతో తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సెప్టెంబరు నెలాఖరులో వారికి తుది పరీక్షలు నిర్వహించాలన్నారు.ఉల్లాస్ 2025-26అక్షరాస్యతా కార్యక్రమంలో జిల్లాలో డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలోని డ్వాక్రా గ్రూపుల్లో నిరక్షరాస్యులైన గ్రూపు మహిళలను అక్షరాస్యులుగా చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమంలో మొదటి విడతగా 7,321 మందికి డిజిటల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ మరియు ఫంక్షనల్ లిటరసీ కార్యక్రమాన్ని డ్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరా స్యులైన మహిళలకు ఏర్పాటు చేసి తరువాత పరీక్ష నిర్వహించడం జరిగిం దన్నారు. పరీక్షకు 7,285 మంది హాజరై ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధముగా 2025-26 సంవత్సరంలో 20,199 మంది నిరక్షరాస్యులైన మహిళలను డిఆర్డిఏ డ్వాక్రా గ్రూపులనుంచి 11,017 మంది మెప్మా నుంచి 9,182 మంది నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చా లనే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కార్యక్రమం మొత్తం వయోజన విద్యా శాఖ వారి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో వయోజన విద్య ఏలూరు జిల్లా నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, మెప్మా పిడి హెప్సిబా, డిఇఓ వెంకట లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద,డివిజనల్ పంచాయితీ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్న సభ్యులు
# నూతన ఏఎంసీ చైర్మన్ శేషగిరికి 'గన్ని' అభినందనలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ,సంక్షేమ కార్యక్రమాల వల్ల పలువురు స్వచ్ఛందంగా టిడిపి సభ్యులుగా నమోదు అవుతున్నారని, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలు లోని టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జెడ్పిటిసి మాజీ సభ్యులు కరణం పెద్దిరాజుతో సహా పలువురు ప్రముఖులకు పార్టీ సభ్యత్వ కార్డులను అందజేశారు. ఇదేక్రమంలో భీమడోలు మార్కెట్‌కమిటీ నూతనఅధ్యక్షులుగా నియమితులైన శేషపు శేషగిరికి సభ్యత్వ నమోదుకార్డును అందజేయడంతో పాటు, బాధ్యతలు స్వీకరించనున్న శేషగిరిని అభినందించారు.

# ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో మృతి చెందిన
# ఉపాధి కూలీలకు ఎక్స్గ్రేషియా రూ.2 లక్షలకు పెంపు

**బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేసిన**
**ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్,**
**ప్రభుత్వ విప్ నాయకర్, జిల్లా కలెక్టర్ నాగరాణి**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలోగల నక్కా వారి పాలెం గ్రామ కాపురస్తులైన కడలిపావని, గుబ్బల గంగాదేవి, గుబ్బల మాణిక్యాలరావు ఉపాధి హామీ పథకంలో కాల్వ పూడికతీత పనులు పాల్గొనే సమయంలో ఆకస్మికంగా టాటా ఎస్ అల్ట్రా వాహనం ఢీకొన్న కారణంగా మృతి చెందారు. వారిలో ఇద్దరు మహిళలు స్పాట్లోనే చనిపోగా, గుబ్బల మాణిక్యాలరావు చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించడంజరిగింది.ఇప్పటివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చనిపోయినవారికి 50వేల రూపాయలు మాత్రమే ఎక్స్గ్రేషియాగా అందజేసేవారు.సంఘటన వివరాలను తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృధ్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్,ఆశాఖ కమీషనర్ మానవతా దృక్పథంతో పేద ప్రజల సంక్షేమాన్ని, ఉపాధిహామీ కూలీల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రెండు లక్షల రూపాయలకు ఎక్స్గ్రేషియా పెంచి ఉత్తర్వులను జారీ చేయడం జరిగినది. దీనికి సంబంధించి కడలి పావని, గుబ్బల గంగాదేవి, గుబ్బల మాణిక్యాలరావు కుటుంబ సభ్యులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి ఒక్కొక్కరికి రెండేసి లక్షల రూపాయలు చొప్పున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్, నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు వారి ఇంటి వద్దనే అందజేయడం జరిగింది. వారిలో కడలి పావని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో నమోదు చేసుకొని యున్నందున వారికి రెండేసి లక్షలు చొప్పున అదనంగా నాలుగు లక్షల రూపాయలు అందనున్నాయి.గుబ్బల గంగాదేవి, వారి భర్త అయినటువంటి శ్రీ గుబ్బల మాణిక్యాలరావు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో మాత్రమే నమోదు అయి ఉన్నందున వారి ఇరువురికి రెండేసి లక్షల రూపాయలు చొప్పున నాలుగు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పథకం ద్వారా అందనున్నాయి.వారికి భీమా కంపెనీ నుండి అందవలసిన పరిహారం కూడా త్వరలో పరిష్కారం అయ్యేటట్లు ఈసందర్భంగా తెలిపారు.బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేసే సమయంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కెసిహెచ్ అప్పారావు,నరసాపురం ఆర్డీవో దాసిరాజు, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, తహసీల్దార్ రాజ్ కిషోర్, స్థానిక నాయకులు,తదితరులు ఉన్నారు.

## పెదపాలపర్రులో ఉపాధి హామీ కూలీ మృతి





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలిపనికి వెళ్లి మృతి చెందిన సంఘటన గ్రామాన్ని విషాదానికి గురిచేసింది.కూలిపనికి మేటు కోడూరు శివలక్ష్మి కూలీలతో వెళ్లిన ఓగిరాల శివజ్యోతి పనిచేస్తుండగా కళ్ళు తిరిగి కుప్పకూలింది. గుర్తించిన గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సమీపంలోని వైద్యుని తీసుకురాగా పరిశీలించిన వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లు ధృవికరించారు. కూలి మరణ వార్త విన్న సర్పంచ్ గంటా రాకేష్ కుమార్,టిడిపి మండల కన్వీనర్ చల్లగుల్ల శోభనాద్రి చౌదరి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా వారికి అందించాల్సిన సహాయం అందేలా చూస్తామని తెలిపారు. శివజ్యోతి మరణ వార్త తెలుసుకున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ అంబుల మనోజ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ 5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## 25న రిమాండ్ ఖైదీ మృతి ఘటనపై విచారణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా జైలు నందు రిమాండ్ ఖైదీగా ఉన్న గంధం శాంతకుమారి గత మార్చి 30వ తేదీన మరణించిన సంఘటనపై ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై విచారణాధికారి,ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు ఏలూరు ఆర్డీఓ కార్యాలయంలో విచారణ నిర్వహించడం జరుగుతుందని, సదరు సంఘటనకు సంబంధించి వివరములు సమాచారం అందించే వ్యక్తులు ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు ఏలూరు ఆర్డీఓ కార్యాలయంనకు హాజరై సంఘటనకు సంబంధించి తమ వాంగ్మూలం ఇవ్వవచ్చని ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌తో నెరవేరిన చిరకాల ఆకాంక్ష

**– ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కందుల రమేష్ హర్షం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేయడంతో యావత్తు మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష నెరవేరిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కందుల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ నిన్న గవర్నర్ ఆమోదం పొందిన ఈ బిల్లు న్యాయశాఖ ఆర్డినెన్స్ నెం -2 ఆఫ్ 2025 జారీ చేసిందని తెలిపారు. ఈ ఆర్డినెన్స్ గెజిట్ ముద్రణకు ఆదేశాలు రావడంతో మాదిగ జాతి హక్కులు,ఆత్మగౌరవం కోసం 30 ఏళ్లు సుదీర్ఘ పోరాటం చేసి,మాదిగ జాతికి గొప్ప విజయాన్ని అందించిన మంద కృష్ణ మాదిగని సిఎంవో కార్యాలయం ఉన్నత అధికారులు అభినందించడం సుదీర్ఘ పోరాటానికి దక్కిన అరుదైన గౌరవం అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకు కేంద్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి,ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డినెన్స్ రావడానికి అహర్నిశలు కృషి చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మురళి ఎంఎస్‌పి అధ్యక్షులు గద్దల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గూడూరు రాజేష్ ,కందుల కొండలరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.